# ఆ హత్య వర్ణనకే వళ్లు జలదరిస్తోంది!

## బిజెపి టౌన్ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డిని పరమకిరాతకంగా నరికి చంపారు!

నెల్లూరు టౌన్ బిజెపి అధ్యక్షుడు శ్రీ గునుపాటి రామకృష్ణారెడ్డిని 24తేది ఉదయం ఆయన ఇంటి సమీపంలోనే అత్యంత దారుణంగా నరికి చంపారు. ఒక పథకం ప్రకారం జరిగిన ఈ హత్య రెండు రోజులపాటు నెల్లూరు నగరాన్ని గడగడ వణికించింది.

రామకృష్ణారెడ్డి ఇల్లు - బృందావనంలో

### బిజెపి, సిపిఎంలు ఇకనైనా రౌడీ రాజకీయాలు మానాయా?

డాక్టర్ అంకిరెడ్డి చిన్నపిల్లల ఆస్పత్రి మిద్దెపై వుంది. అక్కడికి - సిపిఎం ఆధీనంలోని రామచంద్రారెడ్డి ఆస్పత్రి చాలా దగ్గర. రామకృష్ణారెడ్డికి, సిపిఎం కార్యకర్తలకు చాలా కాలం నుంచి విభేదాలున్నాయి. 24తేది ఉదయం, ఆయన తన ఇంటి నుంచి, మెట్లుదిగి, కారు ఎక్కబోయే సమయంలో దాదాపు పది మంది ఒకేసారి దాడిచేసి, కత్తులతో చితకపొడిచారు. ఒక హంతకుడు మెడను తల నుంచి వేరు చేసేటట్లు రెండుసార్లు నరికాడట; ఇంకొకడు కుడి చేయి పూర్తిక్రింద పడిపోయేట్లు తెగారు; మరొకడు ఎడమచేయి మణికట్టు విరిచారు; తతిమావారు శరీరంపై అందినచోటల్లా, కత్తులతో పొడిచారు. గుండెపైన, నడుంక్రింద, కాళ్లమీద, పాదాలపైన కత్తిపోట్లు పడ్డాయి. వెన్నులో గుచ్చిన మరొక కత్తి, కడుపులోపలి భాగంలోని కిడ్నీని చిందరవందర చేసింది. నేలపైన మడుగు కట్టిన రక్తంలో రామకృష్ణారెడ్డి శరీరం తేలియాడింది. చుట్టూవున్న జనం భయభ్రాంతులై చూస్తూనేవున్నారు - ఆ నరహంతకులు రామకృష్ణారెడ్డి శరీరాన్ని కదిలించి, చనిపోయిందీ లేనిదీ నిర్ధారించుకొని, తాపీగా రైలుకట్ట వైపు నడిచి వెళ్లారు. కొందరు మాత్రం పరుగెత్తి బాక్స్‌టైప్ బ్రిడ్జి సమీపంలో నిలబెట్టి వుండిన కారులో పరారైనారు.

వినడానికే వళ్లు జలదరించే రీతిలో జరిగిన ఈ పాశవిక హత్యకు సినిమాల్లో వలె పథకం రచించారు. ముందుగా ఇద్దరు వ్యక్తులు అంకిరెడ్డి ఆస్పత్రి వరండాలో, పేషంట్ల వలె కూర్చున్నారు; ఒకరిద్దరు రిక్షాల ప్రక్కన నిలబడ్డారు. ఒకడు ఇంటి మెట్ల వద్ద కాపు కాచాడు. వీరికి దగ్గరలో టమోటాలు అమ్మే బండి ఒకదానిని నిలబెట్టారు. రామకృష్ణారెడ్డి తన ఇంటి మెట్లు దిగి, రోడ్డుకి వచ్చేసరికి ఎవరిలోనూ కదలిక లేదు - అతడు కారు దగ్గరకు నడిచి రాబోయే సమయంలో టమోటాల బండివాడు పెద్దగా కేక పెట్టాడట. అంతే అందరూ ఒక్కసారిగా బండి దగ్గరకు వచ్చి, టమోటాల క్రింద దాచివుంచిన కత్తులు, గొడ్డళ్లు గబగబ బయటకు తీసి, ముందుగా కారు డ్రైవరును ప్రక్కకు త్రోసేసి రామకృష్ణారెడ్డి వూపిరి పీల్చుకొనే వ్యవధికూడా ఇవ్వకుండా దాడిచేసి, హతమార్చారు. ఇదంతా మూడు, నాలుగు నిముషాలలో జరిగిపోయింది.



కిరాతక హత్యకు ఈ ఫోటోనే సజీవ సాక్ష్యం.

జిల్లా బిజెపిలో ఇప్పుడిప్పుడు

### అందరి సందేహం సిపిఎం పైనే; నాగేశ్వరరావు పరారీ అందుకు నిర్ధారణ!

ఎదుగుతున్న వర్ధమాన నాయకుడు రామకృష్ణారెడ్డి. ఆయన ఆత్మకూరు తాలూకావాసి, ఉద్యోగం కోసం నెల్లూరు వచ్చి, ఇక్కడే స్థిరపడి, బిజెపిలో చేరి, అంచెలంచెలుగా ఎదిగాడు. ఒకప్పటి బిజెపి యువమోర్చా అధ్యక్షుడు ఆంజనేయరెడ్డిపై సిపిఎం కార్యకర్తలు దాడిచేసిన తర్వాత నిస్సత్తువగా, నీరసంగా తయారైన బిజెపికి టౌన్‌లో మళ్లీ గుర్తింపు తేవడంలో రామకృష్ణారెడ్డి పాత్ర

తొరువ 7వ పేజీలో




# సంస్మరణ

మా ఇంటి వెలుగు, సహాయశీలి, సహృదయుడు, నిష్కపటి

## ఇంజనీర్ జి.కె. రెడ్డిగారు

(గునుపాటి వేణుగోపాలకృష్ణారెడ్డి)
రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ మెకానికల్, పిడబ్ల్యుడి, ఆం.ప్ర.

## 30.1.1999 తేది
## తొమ్మిదవ వర్ధంతి

ఈ సందర్భంలో వారిని సంస్మరిస్తూ...

కుటుంబసభ్యులు
హైదరాబాదు

# కరువుపై చర్చకు నేతలే కరువు

జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం 27 తేది సాదాసీదాగా జరిగింది. మండలాధ్యక్షులు, జడ్పీటిసి సభ్యులు తమ మండలాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎందువల్లో సంపూర్తిగా వివరించ లేకపోయారు. జిల్లాలోని పలు మండలాల్లో కరువు పరిస్థితులు నెలకొని పంటలెండి పోతుంటే; సమావేశంలో ఈ అంశమే ముఖ్యాంశమైతే; ఈ విషయమై వివరాలు చెప్పను ఒక్క ఇరిగేషన్ అధికారి కూడా సభలో అందుబాటులో లేకుండా పోయారు. దీనివల్ల ఈ వివరాలన్నీ సభ్యులకు, కలెక్టర్ వివరించాల్సి వచ్చింది. ఎమ్మెల్యేలలో ఎల్లసిరి శ్రీనివాసులు రెడ్డి, బల్లి దుర్గాప్రసాద్, కంభం విజయరామ రెడ్డి మాత్రమే సమావేశానికి విచ్చేశారు. మంత్రి వరవారత్నం ఆలస్యంగా హాజరుకాగా, మరో మంత్రి చంద్రమోహన రెడ్డి అన్నీ తానై సమావేశాన్ని నిర్వహించారు.

## జిల్లావార్తలు

జడ్పీ సమావేశానికి తొలిసారిగా విచ్చేసిన ఒంగోలు ఎమ్పీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి చేసిన చక్కని ఉపన్యాసం అధికారులు, నాయకులు శ్రద్ధగా విన్నారు. అజెండాలో మొదటి అంశంగా మాజీ జి.ప. ఛైర్మన్ డాక్టర్ నాగభూషణమ్మ పేరు కనపడడంతో మంత్రి చంద్రమోహన రెడ్డి చిరాకు పడ్డారు. సమావేశం ప్రారంభం కాగానే ఇటీవల మరణించిన నేత వేమారెడ్డి రామచంద్రారెడ్డి మృతికి సంతాప సూచకంగా సభ్యులు ఒక నిమిషం మౌనం పాటించారు. అనంతరం జిల్లాలో వర్షాభావ పరిస్థితులపై మంత్రి చంద్రమోహన రెడ్డి చర్చ ప్రారంభించారు. నవంబరు నెలలో సహజంగా వర్షాలు కురిసేవి; ఈ యేడాది అవి లేకపోవడం వల్ల జిల్లాలోని పలు మండలాల్లో చేతికొచ్చిన

తరువ 11వ పేజీలో



రిపబ్లిక్‌డే దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతిభ కనపర్చిన విఆర్ కాలేజి ఎన్‌సిసి విద్యార్థికి జ్ఞాపికను ఇస్తున్న కమిటీ అధ్యక్షుడు ఆనం రామనారాయణరెడ్డి. ప్రక్కన ప్రిన్సిపల్ గోపాలకృష్ణమూర్తి.

# పైర్లు ఎండుతున్నాయ్-పట్టించుకో దొరా!

వెంకటగిరి నియోజక వర్గంలో సాగునీటి వసతిని సమకూర్చే శాశ్వత పథకాల నిర్మాణం చేపట్టక పోవడం వల్ల రైతులు పడరానిపాట్లు పడుతున్నారు. ఈ యేడాది సరిగ్గా వర్షాలు కురవక పోవడం వల్ల వెంకటగిరి, డక్కిలి మండలాల్లో 10వేల ఎకరాల్లో పంటలు ఎండిపోయాయి. ఈ విషయాన్ని అధికారులు సైతం ధృవీకరించారు. వెంకటగిరి చెరువు కట్టల మరమ్మత్తు పనులతోపాటు, గొడ్డేరు, డక్కిలి మండలంలోని కోటవాకిళ్ల వాగులకు ఆనకట్ట పనులకు శంకుస్థాపనలు జరిగినా, పనులు మొదలు కావడం లేదు. దీనివల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. వెంకటగిరి ఎమ్మెల్యే వివిఆర్‌కె. యాచేంద్రకు రైతుల సమస్యలు తలకెక్కవు. మరి వీరిగోడు ఎవరు వింటారు?

## వెంకటగిరి రైతుల మొర

### ఈ రోడ్డును రిపేరు చేయరా?

నెల్లూరు నుండి కావలి వైపు సాగే జాతీయ రహదారిలో దామవరం గ్రామం వద్ద రోడ్డు బాగా దెబ్బ తినివుంది. నవంబరు నెలలో కురిసిన వర్షాలకు రోడ్డుపైకి నీళ్లు వచ్చి, భారీ ట్రాఫిక్ వల్ల ఈ రోడ్డు గుల్లఅయ్యింది. ఇది జరిగి మూడు నెలలు అవుతున్నా, ప్రతిదినం వేలాది వాహనాలు ఈ రూటులో తిరుగుతున్నా రోడ్డును గూర్చి పట్టించుకొనే నాథుడే లేకుండా పోయారు. రోడ్డు దెబ్బతిని వున్నట్లు ఎటువంటి సూచిక ఇక్కడ లేకపోవడం వల్ల వేగంగా వచ్చే వాహనాలు ప్రమాదానికి లోనవుతున్నాయి. అధికారులు ఈ విషయాన్ని పరిశీలించి రోడ్డును మరమ్మత్తు చేయవలసిన అవసరం ఎంతైనా వుంది.

# షట్టర్లు కూడా అమ్మేసారు

కనిగిరి రిజర్వాయరు పరిధిలో పలు కాలువలకు సంబంధించిన లక్షలాది రూపాయల విలువ చేసే టేకు షట్టర్లను ఇరిగేషన్ అధికారులు అమ్ముకొన్నట్లు తెలిసింది. జన్మభూమి పథకంలో భాగంగా రిజర్వాయరు పరిధిలోని సంగం ఆనకట్ట, కనిగిరి మెయిన్ కెనాల్, లెఫ్ట్ స్లూయిస్, కనుపూరు కెనాల్‌కు కుడివైపు, నెల్లూరు పారుదల కాలువ రైటు స్లూయిస్ వద్ద వుండిన 52 పాత టేకు షట్టర్ల స్థానే, కొత్తవాటిని అమర్చారు. తొలగించిన వాటిని అధికారులు గుట్టుచప్పుడు కాకుండా ఇటీవల అమ్ముకొన్నారు వీటి విలువ 7లక్షల పైచిలుకు వుంటుంది. ఉన్నతాధికారులు ఈ విషయమై విచారణ జరిపితే విషయాలన్నీ బయటపడతాయి.

## ఓఎస్‌డి రావడం లేదు

సంగం మండలానికి నియమించిన నోడల్ అధికారి ప్రజలకు అందుబాటులో లేకపోవడం వల్ల సమస్యలను విన్నవించను వచ్చేవాళ్లు ఇక్కట్లను ఎదుర్కోవాల్సి వస్తుంది. నోడల్ అధికారి ప్రతి మంగళవారం తనకు కేటాయించిన రెవిన్యూ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో వుండే పద్ధతిని

తరువ 8వ పేజీలో


తిరుపతి పట్టణంలో మొట్టమొదటి సూపర్ స్పెషాలిటీ

డెంటల్ క్లినిక్ ప్రారంభం

శుభప్రారంభం 31.1.1999 ఆదివారం ఉదయం 8.40 గంటలకు

అత్యంత ఆధునిక పరికరాలతో
ఎత్తుపళ్ళను, వంకర పళ్ళను సరిచేయుట,
కట్టుడు పళ్ళు, Porcelain Cap రూట్ కెనాల్
ట్రీట్‌మెంట్ మా ప్రత్యేకత

శ్రీ కామాక్షిసాయి ఆర్థోడాంటిక్ &
సూపర్ స్పెషాలిటీ డెంటల్ క్లినిక్

12-A, తీర్థ కట్టవీధి, భాను వీడియోస్ ఎదురుగా, తిరుపతి

Dr. S. గౌరీ శంకర్, B.D.S., M.D.S.
ఆర్థో డాంటిస్ట్

Dr. T. రాంబాబు, B.D.S., M.D.S.
Consulting Endo Dontist

# కళ్లు, కాళ్లు లేని అధికారుల తనిఖీతో ఒరిగేదేమిటి?

ఇంజనీర్లు, కాంట్రాక్టర్లు, రాజకీయ నాయకుల కక్కుర్తికి అవినీతికి, పాపాలకు శిథిల ఛిహ్నం కాబోతున్న కండలేరు రిజర్వాయర్‌ను 27తేది ఉన్నతాధికారుల బృందం సందర్శించింది. కండలేరు రిజర్వాయర్ హెడ్ స్లూయిస్ రెండేళ్లు తిరగక

అప్పారావు, తెలుగు గంగ ఎస్ఇ జి.సూర్య నారాయణ, డిజైన్స్ అండ్ క్వాలిటీ కంట్రోల్ ఎస్ఇ అజీజ్‌లు ఈ దర్యాప్తు కమిటీలో సభ్యులు.

వీరందరూ కండలేరు ఆనకట్ట, క్రస్టుగేట్‌లు, హెడ్ స్లూయిస్‌ను పరిశీలించి,

## కడుపు నిండా తిండి, కంటి నిండా నిద్ర - ఇదేనా దర్యాప్తంటే?

ముందే పగుళ్లు బారడంతో డ్యాం పరిస్థితి ఆందోళనకరంగా ఉన్న విషయం తెలిసిందే. ఈ పాపంపై ఐదీ పరోదర్యాప్తు జరిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ సీతాపతి నాయకత్వంలో ఇంజనీర్ల బృందాన్ని పంపింది. మేజర్ ఇరిగేషన్ ఇంజనీర్

కండలేరులోని తెలుగు గంగ అతిథి గృహంలో ఇంజనీర్లతో సమావేశమై, షడ్రుచుల విందారగించి, విశ్రమించి అదేరోజు తిరిగి వెళ్లిపోయారు. కూర్చుంటే లేవలేని, లేస్తే నడవలేని ఈ ఉన్నతాధికార్ల బృందం హెడ్ స్లూయిస్ తనిఖీకి కాకుండా కునుకు తియ్యడానికి కండ్లేరు అతిథి గృహానికి వచ్చిందంటేనే సమంజసంగా ఉంటుంది. దూరం నుంచి బైనాక్యులర్స్‌తో డ్యాంను చూసి, మొక్కుబడి సమావేశాలతో, తూతూ మంత్రంగా జరిపిన తనిఖీలో ఏం వెల్లడవు తుందో పరమాత్ముడికే తెలియాలి. దాదాపు ఒకటిన్నర సంవత్సరాల క్రితమే, "కండలేరు డ్యాం బ్రద్దలవుతుందా" అన్న శీర్షికన జమీన్‌రైతు జరిగిపోయిన, జరగబోతున్న దారుణాన్ని కళ్లకు కట్టినట్లు వివరించింది. అప్పుడే ప్రభుత్వం ప్రస్తుత ముఖ్యమంత్రి సాంకేతిక సలహాదారుడు సుబ్బరామిరెడ్డి నాయకత్వాన దర్యాప్తు బృందాన్ని నియమించింది. వారిచ్చిన నివేదికలో కండలేరు హెడ్‌స్లూయిస్ నిర్మాణం లోపభూయిష్టమని, రిజర్వాయర్ నింపితే, హెడ్‌స్లూయిస్ పేకమేడ వలె కూలిపోయి, సగం నెల్లూరు జిల్లా నేలమట్టం కావడం ఖాయమని రిపోర్టిచ్చింది. అవినీతితోరాజీపడి కొందరు, రాజకీయ ప్రయోజనాలను ఆశించి మరికొందరు, ఈ నివేదికను చెప్పుక్రింద

## ఉదాసీనత వీడి ఉద్యమించకుంటే ఊళ్లకు ఊళ్లు నేలమట్టం!

తేలులా తొక్కిపెట్టేశారు. వాస్తవాలకు సమాధి కట్టేశారు. నివేదికల్ని, నిజాలను దాచిపెట్టినా పగుళ్లిస్తున్న డ్యాంనైతే మూసిపెట్ట లేరుకదా?

ముఖ్యమంత్రికి నిజంగా చిత్త శుద్ధి వుంటే, కండలేరు పాపంపై తమ వద్ద నివేదికల ఆధారంగా ఇంజనీర్లను, కాంట్రాక్టర్లను డ్యాంలోనే నిలువు పాతర వేయవచ్చు. కానీ తుచ్ఛమైన రాజకీయ ప్రయోజనాల కోసం, నీచులను వెనకేసుకొస్తున్నారు. డ్యాంపై పత్రికల్లో వార్తలు వచ్చినప్పుడల్లా సెనగలు తిని చెయ్యి కడుక్కున్న సామెతగా నడవలేని, కళ్లులేని ఇటువంటి కబోదులను విచారణకు పంపుతున్నారు. కొన్ని వందల ఓట్ల కోసం, కాంట్రాక్టర్ల నోట్ల కోసం వేల మంది ప్రాణాలను బలి పెట్టేందుకు సిద్ధమవు తున్నారు. జిల్లా ఉనికికే పెనుముప్పుగా దాపురించిన ఈ దారుణంపై జిల్లాలోని రాజకీయ పార్టీలు కానీ, రైతు, ప్రజాసంఘాలు కానీ నోరు మెదపడం లేదు. కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిలాంటి అరకొర రాజకీయ వాది ఉద్యమ స్ఫూర్తితో పోరాడుతున్నా ఆయనకు శక్తి చాలడం లేదు. కండలేరు పాపాలకు జిల్లా నేతలు మౌనప్రేక్షకులైతే, జరగబోయే దారుణాలకు వారూ బాధ్యత వహించాల్సి ఉంటుంది. కండలేరు హెడ్‌స్లూయిస్ పాపం బద్దలు కాకముందే, వేలాది ప్రజానీకం జల సమాధికి ఆహుతి కాకముందే దీనిపై సంఘటిత ఉద్యమం జరపాల్సిన అత్యవసర పరిస్థితి నెలకొని వుంది. ఎవరికి వారు తమకెందుకులే అని చేతులు ముడుచుక కూర్చుంటే, జరగకూడనిది జరిగిన తర్వాత విచారించి ప్రయోజనం లేదు.




## కండ్లేరు డ్యామ్‌ను స్వయంగా చూడండి!

కండలేరు డ్యాం పగుళ్లను స్వయంగా తనిఖీ చేసేందుకు, డ్యాంను మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన రెడ్డి సందర్శించాలని ఆల్మట్టి పోరాట కమిటీ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి నేతృత్వంలో మంత్రిని కలిసిన బృందం విజ్ఞప్తి చేసింది. డ్యాం నిర్మాణంలో జరిగిన అవకతవకలపై ప్రభుత్వానికి విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్స్ శాఖ సమర్పించిన హెచ్చరిక పత్రం, క్వాలిటీ కంట్రోలు అధికారులు పంపిన రహస్య నివేదికలు మంత్రి తెప్పించుకొని చూడాలని కోరారు. నివేదికలు తెప్పించుకొని చదివి తగిన చర్యలు తీసుకొంటానని ప్రతినిధి బృందానికి మంత్రి హామీ ఇచ్చారు. మంత్రిని కలసిన వారిలో జిల్లా ఆల్మట్టి పోరాట కమిటీ అధ్యక్షులు శాటి వెంకటేశ్వర్లు, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఖాజామొహియుద్దీన్ తదితరు లున్నారు.

### వధువు కావలెను

29 సం.ల భరద్వాజ ద్రావిడ 5.7 M.Tech. Soft. Engineer, USA బ్రాహ్మణ వరునకు MCA, M.Tech., B.Tech., M.Sc., B.Sc. Computer Knowledge వుండి 26 సం.ల లోపల 5.1 - 5.5 ఎత్తుతో సన్నని, అందమైన, తెల్లటి బ్రాహ్మణ వధువు కావలెను. వెంటనే సంప్రదించండి

ఎస్. దొరస్వామి
ఫోన్ నెం. 320510
నెల్లూరు 524 002

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press. Offset Printing at Aruna Graphics, Nellore